క్లుప్తంగా

ఎస్‌జీటీయూ జిల్లా కమిటీ ఎన్నిక

నల్లగొండ రూరల్: ఎస్‌జీటీయూ (సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్) జిల్లా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మక్కపాటి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా అక్కల శివన్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా దారం నాగరాజు, అబ్బాస్, గోలివిజయ్‌కుమార్, మహిళా కన్వీనర్‌గా పుష్పమాలను ఎన్నుకున్నారు. ఎన్నిక కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యాదాద్రి జిల్లా ఇన్‌చార్జి వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: బీసీ కుల గణన చేట్టాలని డిమాండ్ చేస్తూ బహుజన మహాసభ ఆధ్వర్యం లో ఈ నెల 10న నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు కె. పర్వతాలు పిలుపు నిచ్చారు. సోమవారం గడియారం సెంటర్‌లో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు బహుజన మేధావులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మోహన్, గురవయ్య, సాగర్, జానకిరాంరెడ్డి, వీరస్వామి, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



చెర్వుగట్టులో బోనాల ఊరేగింపు

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో సోమవారం బీరప్ప బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని గ్రామాలోని ప్రధాన వీధుల నుంచి ప్రదర్శనగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు మల్గ రమణ, మల్గ బాలకృష్ణ, పెద్ద కుర్మా బీర యాదయ్య ఉన్నారు.

పలివెలలో..

మునుగోడు: మండల పరిధిలోని పలివెల గ్రామంలో సోమవారం బీరప్ప, కామరాతి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దకుర్మ మల్లేష్, శెలోజి గుత్తి గాలయ్య, చెరుకుపల్లి వెంకన్న, లింగస్వామి, గుత్తి శేఖర్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి

తిప్పర్తి : మూడురోజుల నుంచి ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయని మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఆయన సామవారం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చెరువులు, కుంటలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున అధికారులు అందుబాటులో ఉండి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఛాయాదేవి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈలు గౌస్‌పాష, రమ్య, శివ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చండూరు : హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుయాత్రను సోమవారం చండూరు మండల కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కుంచం కావ్య, రమావత్ లక్ష్మణ్ నాయక్, కుర్ర సైదా, బుడిగ వెంకటేష్, కోరే రమేష్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుంచాలి



మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

నల్లగొండ టూటౌన్ : సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికసిత్ భారత్‌కోసం బీజేపీ దేశవ్యాప్తంగా ఈనెల 5వ తేదీ నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుందన్నారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, వేణుకుమార్, రాములు, పోతెపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబారిపేట పెద్దచెరువుకు గండి



శాలిగౌరారం మండలంలోని అంబారిపేట పెద్దచెరువుకు పడిన గండి



శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామంలో నీట మునిగిన వరిచేను

- పంటపొలాలను ముంచెత్తిన వరద
- పత్తి చేలల్లో నిలిచిన వర్షపు నీరు

శాలిగౌరారం: తుపాను ప్రభావంతో మండలంలో మూడు రోజులుగా కురిసిన వర్షాలకు పలు చెరువులు, కుంటలలోకి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో అలుగులు పోస్తున్నాయి. ఈక్రమంలో వరద నీటి ప్రవాహం అధికం కావడంతో మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన పెద్దచెరువుకు సోమవారం తెల్లవారుజామున గండి పడింది. అదే విధంగా మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన నాంచారమ్మ కుంటకు కూడా గండి పడటంతో ఆయా చెరువు, కుంట నుంచి నీరు వృథాగా పోతోంది. అంబారిపేట పెద్దచెరువు, గురుజాల నాంచారమ్మ కుంట కట్టలకు గండి పడటంతో వరదనీరు పంటపొలాల మీదుగా ప్రవహించడంతో మునిగిపోయాయి. చెరువులకు పడిన గండ్లను సంబంధిత అధికారులు అత్యవసర పనుల కింద త్వరితగతిన పూడ్చాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ వరదలు కొనసాగుతూనే ఉన్నాయి. పత్తి, వరిపంట చేలు వరదనీటిలో మునిగి ఉన్నాయి.

బీసీల కులగణన చేపట్టాలని ఆందోళన

నల్లగొండ టౌన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే బీసీల కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్ కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా నేటి వరకు కుల గణనపై ఏ చర్య తీసుకోలేదని విమర్శించారు. రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీల నుంచి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాసోజు విశ్వనాథం, నల్ల సోమ మల్లయ్య, కేశబోయిన శంకర్ ముదిరాజ్, నకిరెకంటి కాశయ్యగౌడ్, పసుపులేటి సీతారాములు, కోటప్ప, చొల్లేటి రమేష్, మధుయాదవ్, జె. ఆదినారాయణ , శంకర్‌గౌడ్, మల్లిఖార్జున్ గౌడ్, చాగంటి రాములు, అమరోజు గీత, బంటు కవిత తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి



శాలిగౌరారం : మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

శాలిగౌరారం: తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల పట్ల ప్రభుత్వ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పారిశుద్ధ్య సమస్యను వెంటనే పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బందితో పాటు ప్రభుత్వ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలను గుర్తించాలి

కట్టంగూర్ : ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఫారం పాండ్స్ పనులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఆర్‌డీఓ యర్రబెల్లి శేఖర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధి కూలీలను గుర్తించి పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఏపీఓ కడియం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అధికారులతో సమీక్ష

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, విద్యుత్ అధికారులతో అధిక వర్షాలు, పంటల నష్టంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, పలు శాఖల ఏఈలు ఉన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నల్లగొండ క్రైం: చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వన్‌టౌన్ పరిధిలోని 17 మంది రౌడీ షీటర్లకు సోమవారం ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో వారిని బైండోవర్ చేశారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ప్రతి వారం విధిగా రౌడీ షీటర్లు పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



భజరంగ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

రామగిరి(నల్లగొండ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లా నుంచి ఉత్తమ ఫొటోగ్రాఫర్లుగా రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందిన ఐదుగురు ఫొటోగ్రాఫర్లను నల్లగొండ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సాక్షి ఫొటోగ్రాఫర్ కంది భజరంగ్ ప్రసాద్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో 77 అవార్డులు పొందినందుకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం



చండూరు : పాలాభిషేకం చేస్తున్న కార్మికులు

చండూరు : నేత కార్మికుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోడి శ్రీనివాసులు, చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నకు చేయూత కింద రూ.90 కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా సోమవారం చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేతల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ, రాపోలు ప్రభాకర్, తిరందాసు శ్రీను, గంజి గంగాధర్, ఏలె చంద్రశేఖర్, సంగెపు శ్రీను, పున్న భిక్షమయ్య, రాపోలు వెంకటేశం, జూలూరు వెంకటేశం, పులిపాటి గోపయ్య, ఏలె సుధాకర్, కర్నాటి సద్గురు, చిట్టిపోలు అంజయ్య, గుంటి శ్రీను, గుర్రం అంజయ్య, సంగెపు మల్లేష్, గుండు సంతోష్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి మీదుగా సీఎం కాన్వాయ్



జాతీయ రహదారిపై చిట్యాల మీదుగా వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్

నకిరేకల్, చిట్యాల: ఖమ్మంలో వరద ప్రాంతాల సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి జాతీయ రహదారిపై చిట్యాల, నకిరేకల్ మీదుగా సోమవారం వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే క్రమంలో కాసేపు వాహనాలను ఎక్కడికక్కడే నిలిపివేశారు. సీఎం కాన్వాయ్‌కి చిట్యాలలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

సంక్షిప్త సమాచారం

పారిశుద్ధ్య పనులు పరిశీలన

మునుగోడు : మండల పరిధిలోని సింగారం గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి మురళి సోమవారం సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. మురుగు కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ స్వరూపారాణి, పంచాయతీ కార్యదర్శి గీత ఉన్నారు.

నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

మర్రిగూడ: అధిక వర్షాల కారణంగా పత్తి చేలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఆయన వట్టిపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తిపంటను పరిశీలించి మాట్లాడారు. పత్తి చేలలో నీరు నిల్వ ఉన్నట్లయితే తొలగించి కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి, యూరియా 2 గ్రాములు లేదా పొటాషియం నైట్రేట్ పది గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట ఏఈఓ విజయ్‌కుమార్ ఉన్నారు.

నేడు సోషల్ ఆడిట్

నకిరేకల్ : నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు నకిరేకల్ ఎంపీడీఓ చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ అధికారులను సంప్రదించాలి

మర్రిగూడ: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు సాగు చేసిన వరి, పత్తి పంటలకు తెగులు సోకే ప్రమాదం పొంచి ఉందని, రైతులు నేరుగా వ్యవసాయాధికారులను సంప్రదించాలని ఏఓ హేమలత సోమవారం అన్నారు. కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పంటలకు సోకే తెగుళ్లు, వాటి నివారణ మార్గాలు చేపట్టేందుకు అధికారుల సలహాలు తీసుకోవాలన్నారు.

వర్షాలతో అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వేణుగోపాల్



మాట్లాడుతున్న కేతేపల్లి ప్రత్యేక అధికారి హరీష్

మర్రిగూడ: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో అధికారుల అప్రమత్తత అవసరమని ప్రత్యేకాధికారి డి.వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు తలెత్తితే తక్షణమే సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చిన మునయ్య, సూపరింటెండెంట్ యాకుబ్, ఎంపీవో రవి, ఇన్‌చార్జి ఏపీవో వివేక్, విద్యుత్ ఏఈ రాజేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోధ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయించాలి

కేతేపల్లి : సీజన్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కేతేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలకు వీధుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు రాకుండా చూసుకోవాలన్నారు. గండ్లు పడే అవకాశమున్న చెరువులు, కుంటలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. సమావేశంలో తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, అర్చన పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రామగిరి(నల్లగొండ): గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా సభ్యులు అందరూ సహకరించాలని నల్లగొండ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్ కుమార్ కోరారు. సోమవారం నల్లగొండ గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కర్నాటి విజయ్ కుమార్, కట్ట సూర్య సంపత్, కోశాధికారిగా అభిలాష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉత్సవసమితి గభ్యులు గార్లపాటి వెంకటయ్య, దోసపాటి శ్రీనివాసులు, రాంరెడ్డి పాల్గొన్నారు.

పేదల గుండెల్లో నిలిచిన మహనీయుడు వైఎస్సార్



నల్లగొండలో నివాళులర్పిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



కనగల్ మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న గడ్డం అనూప్‌రెడ్డి తదితరులు

- మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి
- సేవలను కొనియాడిన నాయకులు

నల్లగొండ టూటౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దివంగత సీఎం వైఎస్ ఆర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆరోగ్యశ్రీ ,108, పేద పిల్లలకు ఇంజనీరింగ్‌లో ఉచిత విద్య, ఇందిరమ్మ ఇళ్లు జలయజ్ఞం లాంటిపథకాలు ప్రవేశ పెట్టిన అపర భగీరథుడు వైఎస్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు గోగుల శ్రీనివాస్, పున్న గణేష్, ప్రదీప్‌నాయక్ పాల్గొన్నారు.

చర్లపల్లిలో..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం చర్లపల్లిలో ఆయన విగ్రహానికి అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో..

నల్లగొండ: నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం, దివంగత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్ ప్రదీప్ నాయక్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు

ఆరోగ్యశ్రీ మిత్రల ఘన నివాళి

దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నల్లగొండలో ఆరోగ్యశ్రీ మిత్రలు సోమవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. న్యాయమైన కోరికలు తీర్చాలని మున్సిపాలిటీ కార్యాలయంలోని వైఎస్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మిత్రలు గోవిందరెడ్డి, మల్లయ్య, నరేష్‌కుమార్, ఆవుల వేణు, నాగరాజు, పాల్గొన్నారు.



మునుగోడు : నివాళులర్పిస్తున్న నాయకులు



సాక్షి నల్లగొండ యూనిట్ కార్యాలయంలో వైఎస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది

నార్కట్‌పల్లి: దివంగత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం మాండ్ర గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నర్సింహ, దొండ రమేష్, యాట వెంకన్న, దొండ రమేష్, నల్ల చంద్రయ్య, గురుజ రమేష్, పంగ రాము, లింగయ్య, బండ శ్రీకాంత్‌రెడ్డి, వనం లక్ష్మయ్య, మాండ్ర శివ, వెంకన్న, రాజశేఖర్ ఉన్నారు.



చండూరులో..

తిప్పర్తి : దిగవంత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని సోమవారం మండలంలోని సిలార్‌మియాగూడం గ్రామంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయులు చింతకుంట్ల సుదర్శన్‌రెడ్డి, లొడంగి వెంకటేశ్వర్లు, బండిసంజీవ, బద్దం సైదులు, వనపర్తి శ్రీరాములు, రమేష్‌రెడ్డి, నలపరాజు శ్రీను, ఇర్ల సైదులు, జగదీశ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

చిట్యాల: దివంగత మాజీ సీఎం వైఎస్సార్ పేదల సంక్షేమానికి చేసిన సేవలు మరువలేనివని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాలలో సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, నాయకులు బెల్లి సత్తయ్య, పాటి మాదవరెడ్డి, సాగర్ల గోవర్ధన్, కోనేటి కృష్ణ, రెముడాల మధు, ఎస్‌కె.ఇబ్రహీం, పాల శివ, జిట్ట చంద్రకాంత్, జంపాల వెంకన్న, ఏర్పుల పరమేష్, గంగాపురం గణేష్, కోసనం అశోక్ పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో..

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతిన ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఏదుళ్ళ అజిత్ రెడ్డి, పోట్లపల్లి రవి, ఏర్పుల నర్సింహ, బైరవోని భిక్షం, బుంగపట్ల తిమ్మయ్య, ఏర్పుల వెంకన్న, కురు ఈదయ్య, నూతి తిరుమలేష్, పోట్లపల్లి లింగస్వామి పాల్గొన్నారు.

మునుగోడు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలోని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, నాయకులు జల వెంకన్న, పందుల భాస్కర్, పలకూరి యాదయ్య, మిర్యాల వెంకన్న, జనిగెల సైదులు, లింగస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారెడ్డి, సైదులు, పాపయ్య, యాదయ్య పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయి ఏళ్లు గడుస్తున్నా పేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోయిన మహానేత అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మందడి రామచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత వెంకటేశం, గోలి జగాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కూసుకుంట్ల రాజురెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, దేవిరెడ్డి నరేందర్‌రెడ్డి, రమణారెడ్డి, పోచమల్ల లింగయ్య, మెరుగు శివయ్య, చిలకరాజు వెంకన్న, ఓర్సు పెంటయ్య, బోగరి రాంబాబు పాల్గొన్నారు.

చండూరు : దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటిసుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, భూతరాజు వేణు, జనార్దన్, ముజ్జు,పన్నాల లింగయ్య పాల్గొన్నారు.



తిప్పర్తి మండలం సిలార్‌మియగూడెంలో..



చిట్యాలలో..